www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 07 | మార్చి | 2026
పేజీలు : 8

రోడ్డు ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

-కారును ఢీకొట్టి.. రెండు బైక్‌లు ఢీ
ఇంటర్ పరీక్షలు రాసి వస్తుండగా ప్రమాదం
ప్రభుత్వ హస్పిటల్‌లో ఆర్తనాదాలు

2 లో

వెలుగుమట్ల నేర్పిన పాఠమేమిటి..?

-అధికారుల నిర్లక్ష్యమే ఈ స్థితికి కారణం
-బాధితుల ఆక్రందనకు దక్కని ఫలితం
-ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత పాలకులదే

వెలుగుమట్ల ఇండ్ల తొలగింపు ఘటన జిల్లా దాటి రాష్ట్ర ఎల్లలు దాటి చర్చనీయాంశానికి కారణమైంది. సుమారు 700 పేదల నివాసాల తొలగింపు రాజకీయ దుమారాన్ని లేపింది. ఈ ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు ఒక మచ్చగానే మిగిలింది. ఇదే సమయంలో వందల మంది పేదలు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని కుటుంబాలు ఇప్పట్లో కోలుకోలేని స్థితికి చేరుకున్నాయి. ప్రభుత్వ బదానం పేదల కన్నీటి వ్యథకు అధికారుల నిర్లక్ష్యమే కారణం. నివాసాలు తొలగించిన తర్వాత దాని నుంచి బయటపడేందుకు ప్రభుత్వం చేస్తున్న యత్నాలు కానీ, అంత నష్టపోయిన తర్వాత ఉపశమనం పొందేందుకు బాధితులు పడుతున్న తాపత్రయం కానీ వారు ఆశించిన స్థాయిలో జరగక పోవచ్చు. ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వానికి, బాధితులకు ఇది గుణపాఠమే.

-ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

ప్రజాపక్షం/ ఖమ్మం : వెలుగుమట్ల ఘటన కొందరిని దోషులుగా మరి కొందరిని బాధితులుగా మార్చింది. దశాబ్దాల నాటి భూ వివాదాల మొదలు రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు వెలుగుమట్ల రెవెన్యూలో భూ క్రయ విక్రయాలు ఇప్పుడు పరస్పర ఆరోపణలకు తావిస్తున్నాయి. సత్య, అసత్య ప్రచారాలు కూడా జోరుగా సాగుతున్నాయి. దశాబ్ద కాలం దాటిన ఈ పంచాయతీలో ఔనన్న కాదన్న ప్రభుత్వం కూడా తొందరపడిందన్న భావన వినపడుతుంది. సంక్షేమ పథ కాలతో ముందుకు పోతున్న ప్రభుత్వానికి వెలుగుమట్ల ఘటన ఇబ్బంది కరమే. అదే సమయంలో మంత్రులకు రాజకీయంగా నష్టమే. పేదలు ఇటువంటి ఘటనల ద్వారా నేర్చుకోవాల్సింది

మిగతా 2లో..

ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయండి

-సాగు పద్ధతిపై అవగాహన కల్పించండి
-చికెన్ స్థానంలో విద్యార్థులకు చేపలు
-ప్రగతి ప్రణాళిక సమీక్షలో మంత్రులు వాకాటి, పొంగులేటి

ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీహరి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా సమీక్షా సమావేశం శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగింది. వాకాటి శ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని

మిగతా 2లో..

పెరిగిన గంజాయి వాడకం

-క్రీడలు, వ్యాయామంపై దృష్టి సారించండి
-సమీక్షా సమావేశంలో శాసన సభ్యులు కూనంనేని

ప్రజాపక్షం/ఖమ్మం : యువత మత్తు పదార్థాల వాడకానికి బలైపోతున్నారని గతంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యంగా గంజాయి వాడకం పెరిగిందని దీనిపై అధికార యంత్రాంగం

మిగతా 2లో..

ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

-ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగస్వాములు కావాలి
-అవగాహన కార్యక్రమంలో కలెక్టర్

2 లో

వెలుగుమట్ల నేర్పిన పాఠమేమిటి..?

(మొదటిపేజీ తరువాయి)

చాలా ఉంది. ఆశ ప్రేరేపించవచ్చు కానీ తదనంతర పరిణామాలను కూడా పరిగణలోకి తీసుకోకపోతే ఇటువంటి ఘటనలు జరగక తప్పక పోవచ్చు.

ఈ స్థితికి బాధితులు బాధ్యులే...

వెలుగుమట్లలో సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఆక్రమణలు ప్రారంభమ య్యాయి. తొలుత ఖమ్మం జిల్లాకు సంబంధించిన పేదలు ఎవరు భూదాన్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రాలేదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు నివాసాలు ఏర్పాటు చేసుకోవడం ప్రారంభించిన తర్వాతే ఖమ్మం జిల్లాకు చెందిన కొందరు అక్కడకు చేరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించిన ట్లుగా భూదాన్ భూముల్లో ఏర్పాటు చేసిన వినోబానగర్‌లో అక్కడి వారు ఒక రకంగా సమాంతర ప్రభుత్వాన్ని నడిపారు. అధికారులను, రాజకీయ నాయకులను ఆఖరుకు మీడియాను కూడా లోపలికి రానివ్వ లేదు. ఓ టోల్‌గేట్‌లా ఏర్పాటు చేసి ఎవరైనా లోపలికి వెళ్లేందుకు ప్రయ త్నిస్తే అసభ్యపదజాలంతో దూషించడం మొదలుపెట్టి దాడి చేసే వరకు వెళ్లారు. రెండవది స్థానికేతరులు భూమి అక్రమించడానికి ప్రేరేపిం చడం ఒక వ్యవస్థను కాకుండా వ్యక్తులను నమ్ముకోవడం వెలుగుమట్ల బాధితులు చేసిన పొరపాటుగా భావించాల్సిందే. వ్యక్తుల మాటలను నమ్మి వారు చూపిన కాగితాలపై ఆధారపడి స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకుని మరో పదేళ్లు కోలుకోలేనంతగా కొన్ని కుటుంబాలు దెబ్బతి న్నాయి. ఈ భూ ఆక్రమణలకు నాయకత్వం వహించిన వారికి స్థానికు లకు ఎటువంటి సంబంధాలు లేకపోవడం కూడా కూల్చివేతల తర్వాత ఆందోళనలు ఉధృతం కాకపోవడానికి కారణమైంది. గూడు ఏర్పాటు చేసుకోవాలన్న ఆశతో భూదాన్ భూముల వైపు వెళ్లి ఉండవచ్చు కానీ తదనంతర పరిణామాలను బాధితులు ఆలోచించలేకపోయారు. ఇప్పు డు వీధిన పడ్డారు. ఆర్థికంగా నష్టపోయారు. ఈ పరిణామాలకు ప్రభు త్వమే బాధ్యత వహించిన ఒక నిర్మాణాత్మక పద్ధతిలో ఈ భూ ఆక్రమణ జరగక పోవడం, కూల్చివేతల తర్వాత ఆందోళనలు నిర్వహించి ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చే పరిస్థితి లేకపోవడం, వ్యవస్థ కాకుండా కొంత మంది వ్యక్తులపైనే ఆధారపడటం బాధితులు చేసిన తప్పిదంగా భావి స్తున్నారు.

బదనామైన ప్రభుత్వం...

వెలుగుమట్ల ఆక్రమణల తొలగింపులో ప్రభుత్వం బదనామైంది. కొంత మంది రాజకీయ నాయకుల అనుచరుల భూ వ్యవహారాల కోసం వెలు గుమట్ల రెవెన్యూలోని వినోబానగర్‌లోని నివాసాలను తొలగించారని కర్కశంగా వ్యవహరించారని ప్రభుత్వంపై విమర్శలు వినవస్తున్నాయి. దశాబ్ద కాలం నిర్లక్ష్యం ఈ స్థితికి కారణమైంది. తొలి ఆక్రమణలు జరి గినప్పుడే అధికార యంత్రాంగం చర్యలు తీసుకుని ఉంటే ఇప్పుడు అధి కారులు చెబుతున్నట్లుగా లక్షలాది రూపాయలు పేదలు దళారులకు చెల్లించడంతో పాటు లక్షలు ఖర్చు పెట్టి స్థిర నివాసాలను ఏర్పాటు చేసు కోవడం ద్వారా నష్టపోయి ఉండేవారు కారు. తొలుత న్యాయ పరమైన వ్యవహారమే రాలేదు. భూదాన్ యజ్ఞ బోర్డు రద్దయిన తర్వాతనైన చర్య లకు ఉపక్రమించాల్సి ఉంది. ఇప్పుడు వినోబానగర్‌లో కూల్చివేతలకు ముందే ఇంటింటి సర్వే నిర్వహించి స్థానికులు ఎవరు, స్థానికేతరులు ఎవరు, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు, పథకాలకు అర్హులు ఎవరు, అన ర్హులు ఎవరు ఒక జాబితా తయారు చేసి అనర్హులను అధికారికంగానే బయటకు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వం అలా చేసి నోటీసులు ఇచ్చి నిర్ణీత సమయం తర్వాత ఖాళీ చేయని వారిపై చర్యలు తీసుకుని అర్హులైన వారికి ప్రత్యామ్నాయం చూపించి ఉంటే ప్రభుత్వం ఇంతగా బదానం అయ్యేది కాదు. పది నుంచి 12 ఏళ్ల పాటు ఆక్రమణలను పట్టించుకోని అధికార యంత్రాంగం మరో కొంత కాలం వేచి చూసి ఎటువంటి ఇబ్బందులు జరగని రీతిలో వినోబానగర్‌ను ఖాళీ చేయించే అవకాశం ఉంది. కానీ అధికార యంత్రాంగం ఆ పనిచేయలేదన్న విమర్శ వ్యక్తమవుతుంది. భూ ఆక్రమణకు సంబంధించి కూడా అధికార యంత్రాంగం చెబుతున్న దానికి వాస్తవ ఆక్రమణకు చాలా తేడా ఉంది. ప్రభుత్వ విద్యా సంస్థలకు కేటాయించిన భూమి పోగా మిగిలిన 20 ఎక రాల్లో 10 ఎకరాల పైన మట్టి తోలకాల ద్వారా ఏర్పడిన పెద్ద పెద్ద లోయలే ఉన్నాయి. పేదలు అక్రమించింది కేవలం 10 ఎకరాల లోపు మాత్రమే. ప్రభుత్వాన్ని అధికార యంత్రాంగం ఈ విషయంలో తప్పుదారి పట్టించింది.

ఇప్పుడు చేయాల్సింది ఏమిటి ...?

ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా పేదలకు న్యాయం చేయాలి. అర్హులకు త్వరితగతిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించాలి. నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు చేయాలి. ఈ తొందర పాటు చర్య నుంచి ప్రభుత్వానికి జరిగిన నష్టం కొంత మేరనైనా పూడ్చుకునే అవ కాశం ఉంది. వెలుగుమట్ల ఘటన రాష్ట్ర ప్రభుత్వంపై విపక్షాలు, ప్రజా సంఘాలు తీవ్ర విమర్శలు చేసేందుకు కారణమైంది. ఒక రకంగా వెలు గుమట్ల బాధితులను చూస్తే బాధితుల పక్షాన ఆశించినంత స్థాయిలో ఆందోళనలు జరగలేదన్న భావన వ్యక్తమవుతుంది. పైన పేర్కొన్నట్లుగా వ్యక్తులను నమ్మడం బాధితులు చేసిన అతిపెద్ద పొరపాటు. రెండవది ఈ ఆక్రమణకు నాయకత్వం వహించిన వారు నిర్మాణాత్మక దృష్టితో పేదలకు చిరకాలం నివాసం ఉండేలా ఆలోచన చేయడంలో విఫలం కావడం కూడా మరో కారణం. వెలుగుమట్ల ఘటన తర్వాత భవిష్య త్తులో పేదలు వ్యక్తులను నమ్మి నివాస స్థలాల ఆక్రమణ చేయడం ఎంతో కొంత సమర్పించుకుని వారి హామీలను ముందుకు సాగడం చేయరాదన్న గుణపాఠం నేర్పింది. ప్రభుత్వానికి పేదల విషయంలో తొందర పడితే ఏ ప్రభుత్వమైనా బదానం కాక తప్పదని ఒక గుణపా ఠంగా తెలిపింది. వెలుగుమట్ల వినోబానగర్ శిథిలాలు నుంచి అటు పాలకులు, ఇటు బాధితులు పాఠాలు నేర్చుకోవాల్సిందే. నేర్చుకోకపోతే మరి కొంత మంది పేదలు సర్వస్వం కోల్పోయి వీధినపడక తప్పదు.

పెరిగిన గంజాయి వాడకం

(మొదటిపేజీ తరువాయి)

దృష్టిసారించాలని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించి శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం సందర్భంగా ఘర్షణలు చోటుచేసుకుంటు న్నాయని పలు కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆయన తెలిపారు. వాడకాల నిషేధానికి సంబంధించి ప్రణాళికబద్ధ చర్యలు చేపట్టి మత్తు పదార్థాల వాడకం నుంచి యువతను తప్పించే ప్రయత్నానికి ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలని కూనంనేని కోరారు. గ్రామ స్థాయి నుంచి క్రీడలు, వ్యాయామం పట్ల ఆసక్తి పెంపొందించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆది నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెరిగేవిధంగా చర్యలు చేపడితే భవిష్యత్తులో యువత క్రీడా రంగంలో రాణించే అవకాశం ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి చిన్నచిన్న లోటుపాట్లను సాకుగా చూపి బిల్లులు నిలుపుదల చేయడం సరికాదని వీలైనంత మేర సరళంగా వ్యవహరిస్తూ ఇంది రమ్మ గృహ లబ్ధి దారుల సమస్యలు పరిష్కరించాలనిఆయన కోరారు. ప్రజాపాలన ప్రగతిప్రణా ళిక అభినందించదగిన కార్యక్రమం అని దీనికి కొంత బడ్జెట్‌ను కేటాయించి క్షేత్ర స్థాయినుంచి అమలయ్యేవిధంగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : గ్రామాల్లో నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు, ప్రజాప్రతిని ధులు మార్చి ఆరు నుంచి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగస్వాములు కావా లని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్ర వారం రఘునాథపాలెం రైతు వేదిక నందు మండల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్య దర్శులు వివిధ శాఖల మండల అధికారులకు 99 రోజుల కార్యక్రమ అమలుపై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధి కారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఉదయం ఆరు గంటలకు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్యంకు సంబంధించి చేయాల్సిన పనులు పరిష్కరించాలన్నారు. గ్రామ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, తిరస్కరించిన వాటికి స్పష్టమైన కారణం ఫిర్యాదు దారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు అర్హులైన ప్రజల గడపకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని వీటిని సమర్థవం తంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి ఆరు నుంచి 15 వరకు పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ ప్రాధాన్యత కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, డిపివో రాంబాబు, గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెంలో పర్యటించిన కలెక్టర్ :

రఘునాథపాలెం గ్రామంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పర్యటించారు. 99 రోజుల కార్యక్ర మంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులు పరిసరాలలో చెత్త, పిచ్చి మొక్కల తొలగింపు పను లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, ఫైల్స్ క్లియరింగ్, ఆన్‌లైన్ దరఖాస్తులను, రికార్డులను తనిఖీ చేశారు. బస్తీ దవాఖానాను సందర్శించి ఓపి, మందుల నిల్వలు, గర్భిణీ మహిళలకు అందించే సేవల వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, డిపివో రాంబాబు, ఎంపిడివో అశోక్ కుమార్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ గాజుల కృష్ణారావు, ఉప సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించిందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని మంత్రి శ్రీహరి సూచించారు. కొందరు దళారులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని అటువంటి లబ్దిదారులు ఇండ్లు మంజూరు గాక ఇబ్బందులు పడుతున్నా రని ఆయన సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. క్రీడా రంగాన్ని మరింత ప్రోత్సహించనున్నా మని గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించేం దుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించనున్నామన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథ కంలో భాగంగా వారంలో ఒక రోజు చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ రూపొం దిస్తున్నామని మంత్రి తెలిపారు. కోతులు, కుక్కల సమస్యల పరిష్కారం కోసం సంతానోత్పత్తి నియంత్రణ చర్యలను చేపడుతున్నామన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి గ్రామం, పట్టణానికి ప్రగతి ప్రణాళిక చేరేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలన్నారు. ప్రణాళిక క్షేత్ర స్థాయిలో అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లకు ఓ మండలి అధికారిని ఇంచార్జిగా నియమించి వారంలో ఒక రోజు విద్యార్థు లతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్య, వైద్యం వ్యవహారంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను మరింత మెరుగుపరిచి వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయని వాటిని దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అయ్యేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కలెక్టర్ అంకిత్, శాసన మండలి సభ్యులు తాతా మధుసూన్, శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ శ్రీనివా సరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఐటిడిఏ పివో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఇంటర్ పరీక్షలు రాసి బైక్‌లపై వెళ్తున్న విద్యార్థులు కారుని ఢీకొట్టి రెండు బైకులను ఢీకొన్న ఘటనలో ఆరు గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అనంతనగర్‌నేలకొండపల్లి గ్రామాల మధ్య మూలమ లుపు వద్ద శుక్రవారం ప్రమాదం జరిగింది. కోరట్లగూడెం కు చెందిన బచ్చలకూరి అభిరామ్, అమ్మగూడెం గ్రామానికి చెందిన వాసంశెట్టి ఉదయ్, ఆరెగూడెం గ్రామానికి చెందిన బోయిన ఉదయ్ లు నేలకొండ పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష ను వ్రాసిబైక్ పై ఇంటికి బయలుదేరారు. అదే విధంగా సదాశివాపురం గ్రామానికి చెందిన యండ్రాతి విశాల్, జె.జశ్వంత్, కొంగర గ్రామానికి చెందిన పొట్టా ఆకాష్ లు అనంతనగర్ గురుకుల పాఠశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో పరీక్ష వ్రాసి బైక్ పై నేలకొండపల్లి కి బయలుదేరారు. రెండు బైక్ లు మూలుమలపు వద్ద కు రాగానే, నేలకొండపల్లి నుంచి కారు కూసుమంచి వైపు వెళ్తుంది. కారును డీకొట్టి తప్పించే క్రమంలో రెండు బైక్ లు డీకొన్నాయి. దీంతో బైక్ లపై ఉన్న విద్యార్థులు ఎగిరిప డ్డారు. తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో బచ్చలకూరి అభిరామ్ పరిస్థితి విష

మంగా ఉంది. మిగతా ఐదుగురు కూడ కాళ్లు, చేతులకు, తలకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు సృహాకోల్పోవ టంతో స్థానికులు పాకనాటి కన్నారెడ్డి, బచ్చలకూరి నాగరాజు తదిత రులు సీపీఆర్ చేయటం, రక్తం కారకుండా గుడ్డలు చించి కట్టులు కట్టుటం. 108 వాహనం లోకి ఎక్కించి అత్యవసర పనులు దగ్గర ఉండి సేవలు అందించారు. మానవత్వం ను చాటారు. క్షతగాత్రులను తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఆయా పంచా యతీ సర్పంచ్ లు పరామర్శించారు. పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలు. బంధువులు, స్నేహితులు, కాలేజీ సహచర విద్యార్థులు. స్థానికులు హస్పిటల్ కు రావటంతో హస్పిటల్ కిక్కిరిసింది. ఆర్తనా ధాలు, రోధనలతో మారుమోగింది.

అక్రిడేషన్ సమస్యలు పరిష్కరించండి

-ప్రస్తుత జీవోను సవరించడమే పరిష్కారం
-మంత్రి పొంగులేటికి ఐజెయు వినతి

ప్రజాపక్షం/ ఖమ్మం : రాష్ట్రంలో జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ సమస్యలను పరిష్కరించాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) కోరింది. ఈ మేరకు శుక్రవారం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ జర్నలిస్టులు అక్రిడేషన్ విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. జిల్లా కేంద్రంలో ప్రస్తుతం నిర్దేశించిన ప్రకారం చాలా మందికి అక్రిడేషన్ వచ్చే అవకాశం లేదని ముఖ్యంగా ప్రధాన స్రవంతి మీడియాలో పని చేసే వారు వివిధ విభాగాల రిపోర్టర్లు నష్టపోయే అవకాశం ఉందన్నారు. గతంలో మున్సిపాలిటీలకు, కార్పోరేషన్లకు ఉన్నట్లుగా ప్రస్తుతం కూడా ఆయా రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని రాంనారాయణ మంత్రిని కోరారు. ఖమ్మం లాంటి ప్రధాన నగరాల్లో ఒక్కో సంస్థలో వివిధ విభాగాలకు సంబంధించి 10 నుంచి 12 మంది పనిచేస్తున్నారని వారందరికీ అక్రిడేషన్లు వచ్చేవిధంగా జీవోను సవరించాలన్నారు. నియోజకవర్గ రిపోర్టర్లకు ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రచురణ కేంద్రం ఉన్నచోటే డెస్క్ జర్నలిస్టులకు అది కూడా నలుగురికి మాత్రమే అక్రిడేషన్లు ఇస్తామని చెబుతున్నారని దీని వల్ల సబ్ ఎడిటర్లు చాలా మంది అక్రిడేషన్ కోల్పోయే అవకాశం ఉందని రాంనారాయణ తెలిపారు. జర్నలిస్టులందరికీ ఉద్యోగస్తుల మాదిరిగా హెల్త్ పాలసీని ప్రవేశపెట్టాలని, లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని తీసుకురావాలని గతంలో ఉన్నట్లుగా జిల్లా మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని ఆయన తెలిపారు. అధికారులతో మాట్లాడి అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధనాచారి, జిల్లా ఉపాధ్యక్షులు మోహీనుద్దీన్, సత్యనారాయణ, నాయకులు ఏలూరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/ మధిర : మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పట్టణంలోని డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయం ప్రాంతంలో లాంఛనంగా ఎన్పీడిసిఎల్ డిఇ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనుల ప్రారంభోత్సవంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ సుజాత మాట్లాడుతూ మధిర పట్టణంను మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులకుగాను కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ విద్యుత్ కేబుల్ ఏర్పాటు ద్వారా పట్టణం మెట్రో సిటిలతో సమానంగా అభివృద్ధి పథంలో అడుగులు వేయనున్నదని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న ఈ పనులు త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అనంతరం బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.28.14 కోట్లతో చేపడుతున్న ఈ పనులు పట్టణంలో ప్రమాదాలు లేని విద్యుత్ సరఫరాకు మార్గం సుగమం కానున్నదని తెలిపారు. కేబుల్ లైన్ నిర్మాణాలు పూర్తయితే అవంతరాలు లేని విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కేబుల్ నిర్మాణ పనులను నిర్ధేశిత సమయానికి పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కోన ధనికుమార్, కౌన్సిలర్లు బోడేపూడి రేవతి, నాగార్జున, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, రంగా హన్మంతరావు, పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రాంబాబు, మాగం ప్రసాద్, రంగా శ్రీనివాస్ దోర్నాల సునీల్, విద్యుత్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీని కట్టడి చేయకపోతే ముప్పే..

-రసాయనిక ఎరువుల వాడకంపై అవగాహన కల్పించండి : ఎంఎల్‌సి తాతా మధు

ప్రజాపక్షం/ ఖమ్మం : కల్తీని కట్టడి చేయకపోతే అది పెద్ద ముప్పు తప్పదని శాసన మండలి సభ్యులు తాతా మధు తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిందని ముఖ్యంగా రంగుల వాడకం ప్రజల ఆరోగ్యానికి ముప్పు తీసుకురానుందని ఆయన తెలిపారు. ఆహార పదార్థాల కల్తీ కారణంగానే తీవ్ర అనారోగ్యం చోటు చేసుకుంటుందని ఆయన తెలిపారు. వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిందని దీనితో పెట్టుబడులు పెరగడమే కాకుండా భూమి నిస్సారం అవుతుందని గ్రామ స్థాయి నుంచి రైతులకు అవగాహన కల్పించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోతులు అతి పెద్ద సమస్యగా మారాయని కోతులు, కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టకపోతే ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదన్నారు. ప్రగతి ప్రణాళిక రూపకల్పన బాగున్నా ఇందుకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు ఉండాలని ప్రణాళికబద్ధ అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సుబ్లేడులో పరీక్షా సామగ్రి పంపిణీ

ప్రజాపక్షం/ ఖమ్మం : జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ జీయావుద్దీన్ జ్ఞాపకార్థం శుక్రవారం పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ బాక్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోపాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ స్వాతిరెడ్డి, నవ తెలంగాణ రీజినల్ మేనేజర్ సయ్యద్ జావిద్, విశ్రాంత ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జావిద్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ఉపాధ్యాయునిగా సేవలు అందించిన జీయావుద్దీన్ జ్ఞాపకార్థం విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు జీయా ట్రస్ట్ ఆధ్వర్యంలో కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం 21వ వార్డులోని ముత్తగూడెం పర్యటనకు వచ్చిన మంత్రికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశాడు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటుపై వినతి పత్రాన్ని అందించడం మనోజ్‌ను అభినందించారు.

కౌన్సిలర్‌ను కలిసిన ఎఐటియుసి సభ్యులు

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీలోని 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావును ఏఐటియూసీ సభ్యులు శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందజేసి, శాలువతో సత్కరించారు. మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలపై గళమెత్తి పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సభ్యులు నరేందర్‌రెడ్డి, సునీత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాములమ్మ మృతికి ఎంపి నామ నివాళి

ప్రజాపక్షం/ మధిర : మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు మాతృమూర్తి యన్నంశెట్టి రాములమ్మ గురువారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు శుక్రవారం మధిర పట్టణంలోని వారి నివాసానికి వచ్చి రాములమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జరిగిన రాములమ్మ అంతిమయాత్రలో ఆయనతో పాటు మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు పాల్గొన్నారు. యన్నంశెట్టి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా యన్నంశెట్టి రాములమ్మ మృతి పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన ధనికుమార్ సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న రూ.60వేలు అప్పగింత

ప్రజాపక్షం/ మధిర : ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కలగర గ్రామానికి చెందిన రావుల అప్పారావు అనే వ్యక్తి కోదాడ గ్రామంలో ట్రాక్టర్ ట్రక్ కొనుగోలు చేయటానికి వెళ్తుండగా తన జేబులో ఉన్న రూ.60వేలు మధిర పట్టణం శాంతిథియేటర్ దగ్గరలో శుక్రవారం ఉదయం పొగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని బాధితుడు స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మధిర టౌన్ సిఐ ఎన్.రమేష్ వెంటనే స్పందించి సిబ్బంది డి.శివ, ఎన్.రమేష్‌లను ఆదేశించగా వారు వెంటనే సిసి కెమెరాలను పరిశీలించి కేవలం 30నిమిషాల సమయంలో బాధితుడి పొగొట్టుకున్న నగదును రికవరీ చేశారు. అనంతరం స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మధిర టౌన్ సిఐ రమేష్ చేతుల మీదుగా బాధితునికి పొగొట్టుకున్న రూ.60వేలను అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ సిఐ రమేష్ మాట్లాడుతూ మధిర టౌన్ పరిధిలో ఉన్న సిసి కెమెరాల వలన బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. మధిర పట్టణ ప్రజలు తప్పనిసరిగా తమ నివాసాలు, అపార్ట్మెంట్‌లలో, వ్యాపార సముదాయల్లో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. వెంటనే నగదును రికవరీ చేసిన కానిస్టేబుళ్లు శివ, రమేష్‌లను ఆయన అభినందించారు.

దోర్నాల కొండలరావు సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/ మధిర : మధిర ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరర్ రిసెర్చ్ సెంటర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ల్యాబ్ బాయ్‌గా పనిచేసిన దోర్నాల కొండలరావు సేవలు అభినందనీయని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం మధిరలో దోర్నాల కొండలరావుకు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు రుక్మిణి, స్వాతి, అరుణ, జగదీష్, ఇతర సిబ్బంది కొండలరావు దంపతులను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మధిర ప్రొపెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ల్యాబ్ బాయ్‌గా పనిచేసిన దోర్నాల కొండలరావు వృత్తి పట్ల నిబద్ధతతో, అంకిత భావంతో పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దోర్నాల కొండలరావు మాట్లాడుతూ బదిలీలో భాగంగా వైరాకు వెళ్తున్నట్లు, తన విధి నిర్వహణలో సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, కుటుంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అందరిని భాగస్వాములు చేయండి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతి రావు, పంచాయతీసర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం గ్రామంలో సామూహిక వివాహాలు

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరులోని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ గంటా రాధా సారథ్యంలో అవధూత దత్త పీఠం మైసూర్ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో 200 మందికి శుక్రవారం అన్నవరం గ్రామంలో సామూహిక వివాహాలను జరిపించడం జరిగింది. కొత్తగూడెం నుంచి వేద పండితులు ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 200 మంది జంటలకు వివాహాన్ని వేదమంత్రాల సాక్షిగా జరిపించారు. ఒరిస్సా, ఛత్తీస్గఢ్, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన నిరుపేద తరగతికి చెందిన 200 మంది వధూవరులు ఈ వేదిక ద్వారా ఒకటయ్యారు శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో అవధూత దత్త పీఠం మైసూరు వారి సంపూర్ణ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని దానధర్మ ట్రస్ట్ నిర్వహించడం జరిగిందని చైర్మన్ గంటా రాధా తెలిపారు.

ఎక్స్‌పోజర్ విజిట్‌తో విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/అశ్వాపురం: పీఎం శ్రీ జడ్పి హెచ్ఎస్ అశ్వాపురం పాఠశాలలో విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం అందించాలనే ఉద్దేశంతో శుక్రవారం ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు అశ్వారావుపేట అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, నర్సరీలు మరియు రుద్రంపూర్ చిల్డ్రన్స్ పార్క్‌ను సందర్శించారు. అగ్రికల్చర్ యూనివర్సిటిలో వివిధ రకాల మొక్కల జాతులు, వాటి సంరక్షణ విధానాలు, వాతావరణ పరిశీలన పరికరాల పనితీరును తెలుసుకున్నారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో పామాయిల్ తయారీ ప్రక్రియపై అవగాహన పొందారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలను ప్రత్యక్షంగా చూసి నేర్చుకునే అవకాశం లభించింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి యోగితా వేణి, ఉపాధ్యాయులు జ్యోతి, ప్రశాంతి కుమారి, ప్రసన్న, పద్మావతి, సుధ, శ్రీను, హనుమంతరావు, వెంకటకృష్ణ, కృష్ణ, రామదాసు, వరలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాపక్షం/కారేపల్లి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాజుమల్లాయిగూడెంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా పరీక్షలకు సంబంధించిన సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీఎస్ చీమలపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య మంగ్యా నాయక్ హాజరయ్యారు. మార్చి 14న ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన పరీక్ష సామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా భూక్య మంగ్యా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే మండలంలో మన పాఠశాల ఉత్తీర్ణతలో మొదటి స్థానంలో నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సీత్యా, సామ్రాజ్య లక్ష్మి, వరలక్ష్మి, మస్తాన్, లక్ష్మి నారాయణ, కనకరాజు, సిరాజ్, కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత న్యాయ సేవలపై అవగాహన

ప్రజాపక్షం/ములకలపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగలిగుట్ట గ్రామంలో మహిళలకు ఉచిత న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, మహిళలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం, న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా అందించే న్యాయవాద సేవల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ప్యారా లీగల్ వాలంటీర్ కేసరి వీరభద్రం పాల్గొని మహిళలకు చట్టాలపై విస్తృతంగా వివరించారు.

ఓట్లు @ 32 కోట్లు..!

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగగా చెప్పుకుంటాం. కానీ ఆ పండుగ ఇప్పుడు డబ్బుల వర్షంగా మారింది. ఇటీవల జరిగిన ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికల సాక్షిగా ప్రజాస్వామ్యం కూని అయ్యింది. ఓట్ల కోసం భారీగా పెట్టిన ఖర్చులతో వినిపిస్తున్న వార్తలతో ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి. నిఘా వర్గాల అంచన ప్రకారం ఓట్ల కోసం రూ. 32కోట్ల వరకు డబ్బు ప్రవహం కొనసాగినట్లు తెలిసింది. వార్డులను బట్టి రూ.90, 20లక్షల వరకు ఖర్చు పెట్టారంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ నేపథ్యంలో అందించిన ప్యాకేజీల గురించి అయితే చెప్పతరం కాదనే చెప్పాలి. అలాగే ఎన్నికల సమయంలో తనక పెట్టి తెచ్చిన ఆస్తులను తాజాగా అమ్ముకోవడంతో పాటు లోన్లు తెచ్చి కొందరు కౌన్సిలర్లు, పోటీ చేసిన అభ్యర్థులు అప్పు కట్టారంటే అతిశయోక్తి కాదు. ఇలా ఓటు ప్రజాస్వామ్య విలువలపై కాకుండా డబ్బుపై ఆధాపరడుతుంటం విస్తు గొలుపుతోంది.

తనక ఆస్తులు అమ్మకం...

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన కొందరు అభ్యర్థులు భారీగా ఖర్చు చేసి ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రచారం, ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు, వివిధ ఖర్చుల కోసం లక్షల రూపాయాలు వెచ్చించిన అభ్యర్థులు ఎన్నికల తర్వాత అప్పుల భారంతో సతమతమవుతున్న విషయం విధితమే. గెలుపుకోసం చేసిన ఖర్చులను తీర్చడాఇకి కొందరు తనక పెట్టిన ఆస్తులను అమ్ముకున్నారు. మరికొందరు బ్యాంకుల వద్ద నుంచి లోన్లు తీసుకొని, అప్పులను చెల్లింపు చేస్తున్నారు. కాగా ప్రజాస్వామ్యంలో ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా ఉండాల్సిన ఎన్నికలు, డబ్బు ప్రభావంతో భారమైన ఆర్థిక పోరాటంలా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎన్నికల ఖర్చులు పెరగడం వల్ల సాధారణ స్థాయి నాయకులు పోటీ చేయడం కూడా కష్టతరమవుతోందని అభిప్రాయాలు వ్యవక్తమవుతున్నాయి. ఈ పరిస్థితి మారాలంటే ఎన్నికల ఖర్చులపై కట్టుదిట్టమైన నియంత్రణతో పాటు, ప్రజల్లో కూడా అవగాహణ పెరగాల్సిన అవసరం ఉందని, నిపుణులు సూచిస్తున్నారు.

రూ.3వేలతో ఆడిట్‌లో మేనేజ్...

మున్సిపాలిటీ ఎన్నికల నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థి లక్ష రూపాయల వరకే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ఖర్చుకు గాను ముందుగానే ఒక ఎకౌంట్ ఓపెన్ చేయాలి. ఇలా ఇందులో నుంచి డోర్ పోస్టర్లు, ప్రచార రథాలు, మైకులు, తదితర ఖర్చులు లక్ష వరకే పెట్టాల్సి ఉంటుంది. ఇప్పటివరకు అధికారకంగా సుమారు 70శాతం మంది తమ చేసిన ఖర్చులను ఎన్నికల ఆడిట్‌కు అందించారు. లక్షల రూపాయలను మంచినీళ్లలా వార్డుల్లో ఖర్చు పెట్టి, ఆడిట్‌లో తమ ప్రచారం కోసం రూ.25,15వేలంటూ లెక్కలను చూపించడం ఆశ్చర్యం కలగక మానదు. ఈ ఖర్చులలో చోటు చేసుకున్న తప్పుల తడకలను సరిదిద్దేందుకు ఎన్నికల ఆడిట్ విభాగంలో రూ.3వేల వరకు ప్రస్తుత కౌన్సిలర్లు, ఓడిపోయిన అభ్యర్థులు ఇస్తుండటం అవినీతి పరిస్తితికి అద్దం పడుతోంది.

నామ మాత్రంగా ఎన్నికల కోడ్...

ఎన్నికల సమయంలో అమలు కావాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళి(ఎలక్షన్‌కోడ్) ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ముఖ్యమైనది. కానీ ఈ కోడ్ కేవలం పర్యవేణకే పరిమితమవుతున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారికంగా నియమాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తున్నది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత డబ్బు పంపిణీ, విందులు, మద్యం, బహుమతులు వంటి ప్రలోభాలు పూర్తిగా నిషేధం, అయినప్పటికీ ఇవి బహిరంగా రహస్యాలుగా కొనసాగుతున్నాయి. అభ్యర్థులు ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా వివిధ మార్గాల్లో ఓటర్లను ప్రభావితం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఇంత పెద్ద ఎత్తున్న పగలు, రాత్రి అనే తేడా లేకుండా రెండు, మూడు రోజులు, డిజిటల్ పేమెంట్ల ద్వారా కొనసాగిన ఒక్కటంటే ఒక్క ఎన్నికల కోడ్ ఉల్లంఘున కేసు నమోదు కాలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయడం, అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం అవసరమని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్త చేస్తున్నారు. అలాగే ఓటర్లు కూడా తమ ఓటు విలువను గురితచి బాధ్యతతో వినియోగిస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని నిపుణులు తెలుపుతున్నారు.

నాణ్యతలేకుండా రోడ్డు కల్వర్టు నిర్మాణం

ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని అబ్బుగూడెం నుండి సీతయ్యగూడెం గ్రామం మధ్య నిర్మిస్తున్న రోడ్డు కల్వర్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో ఉన్న రోడ్డు వేసిన సంవత్సరం తరువాత కల్వర్టు పనులు చేపడుతున్నప్పటికీ నిర్మాణంలో నాసిరకం పదార్థాలు ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న వాగులోని ఇసుకతో పాటు తక్కువ నాణ్యత గల కంకర, సిమెంట్, యాష్ కలిపిన పదార్థాలతో కల్వర్టును నిర్మిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. సరైన ఇంజనీరింగ్ ప్రమాణాలు పాటించకపోవడం, తక్కువ గేజ్ రాడ్లు ఉపయోగించడం, డ్రైనేజీ స్లోప్ సరిగా ఇవ్వకపోవడం, ఫౌండేషన్ బలహీనంగా ఉండటం వంటి లోపాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అలాగే కాంక్రీట్ వేసిన తర్వాత సరైన క్యూరింగ్ చేయకపోవడం వల్ల భవిష్యత్తులో పగుళ్లు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన గుత్తేదారుకు తిరిగి పనులు అప్పగించడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా నాణ్యత లేని నిర్మాణం కొనసాగితే వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, రోడ్డు కుంగిపోవడం, వాహన ప్రమాదాలు జరగడం, కల్వర్టు కూలిపోవడం వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో పటిష్టంగా చేయించాలని వారు కోరుతున్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనుల పరిశీలన

ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలోని గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమం తొలి రోజు గ్రామ కార్యదర్శుల సమక్షంలో మురుగు కాలువల పరిస్థితి, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేకంగా పరిశీలన చేపట్టారు. మండల ప్రధాన కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు, మురుగునీటి ప్రవాహాల పరిస్థితిని పరిశీలించి సమస్యలను గుర్తించారు. అలాగే గ్రామంలో పలు చోట్ల మురుగు కాలువలను పరిశీలించి వాటిని శుభ్రపరిచే చర్యలతో పాటు ఇంకుడు గుంతలు నిర్మించాల్సిన ప్రదేశాలను గుర్తించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి యూనిస్ ఖాన్ మాట్లాడుతూ గుర్తించిన సమస్యలను త్వరిగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, వార్డు సభ్యులు మడివి సూర్యం, బాలాజీ, కృష్ణ, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మ మృతి సిపిఐకి తీరని లోటు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. శుక్రవారం ఆయన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావుతో కలిసి సీతారాములు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సీతమ్మ ప్రజాసేవలో ముందుండేవారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పార్టీ తరఫున కుటుంబానికిఅండగాఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వర రావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణం రాజు, ఉప సర్పంచ్ ఆలేటి ఉమా మహేష్, భద్రాజీ వేంకటేశ్వర రావు, బాలేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగాన్ని అంతం చేయడంలో ప్రభుత్వాలు విఫలం

ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా

ప్రజాపక్షం/జూలూరుపాడు: నిరుద్యోగాన్ని అంతం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా ఓ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ రంగం నుండి కొత్త ఉద్యోగ ప్రకటనలు తక్కువగా రావడం, ఇటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోవడం, ఈ రెండు కలసి దేశంలో ఒక కుంభమేళం లాగా నిరుద్యోగాన్ని పెంచిపెడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నియామక ప్రక్రియలు చాలా నెమ్మదిగా జరగడం, గ్రూప్ పరీక్షల ప్రకటనలు సంవత్సరాల తరబడి అలస్యం అవుతుండగా, నియామకాల్లో తారతమ్యాలు, కోర్టుల స్టేలు, రాజకీయ ప్రతిస్పందనలు మరింత కల్లోలం సృష్టిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో యువత తమ జీవిత భద్రతపై ఆశను కోల్పోతున్నారన్నారు. రాబోయే 1020ఏళ్లలో తీవ్ర సంక్షోభాన్ని, సామాజిక అసమతుల్యతను ఎదుర్కొవల్సి వస్తుందని. దీనికి పరిష్కార మార్గాలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయాలన్న చొరవ పాలకుల నుండి కనిపించడం లేదన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియలు వేగవంతం చేయాలని, ఖాళీలను నిబంధనలతో నింపాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అని అన్నారు. నిరుద్యోగ యువతకు నిరంతరం ధైర్యం ఇచ్చేవిధంగా ప్రభుత్వ రంగం ముందుకు రావాలని. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఆర్థిక మద్దతు లేదా స్వయం ఉపాధి యోజనాల ద్వారా భరోసా కల్పించాలన్నారు. నవతరానికి సామాజిక భద్రత, పెన్షన్, ఆరోగ్యబీమా, విద్యా సహాయం వంటి రంగాల్లో యువతకు మద్దతు ఇవ్వడం ద్వారా వారి భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఇప్పటికీ సంపూర్ణ జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం తీవ్ర అన్యాయం అని, ప్రభుత్వ శాఖల్లో లక్షల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, వాటి భర్తీకి సంబంధించి స్పష్టమైన కాలపట్టిక ఇవ్వకపోవడం వల్ల యువతలో అయోమయం, ఆందోళన పెరుగుతోందని, ఇది కేవలం పరిపాలనా వైఫల్యం అని, ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని,రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పాల్వంచలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

ప్రజాపక్షం/పాల్వంచ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా నేటి నుండి జూన్ 11 వరకు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐదు స్థాయిలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నది. దీనిలో బాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ్యం, పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గ్రామ, వార్డు సభలతో పాటు మండల, పట్టణ, నియోజకవర్గ కేంద్రాలలో ప్రత్యేక సమావేశాలు, స్టాళ్ళు, ఎగ్జిబిషన్‌లను ఏర్పాటు చేస్తారు. గ్రామ సర్పంచ్ నుండి మొదలుకొని ఎంఎల్ఏలు, ఎంపిల వరకు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసేలా మార్గదర్శకాలను రూపొందించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేండ్లలో అమలు చేసిన పథకాలలో లబ్దిని ప్రజలకు వివరించాలి. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకోవటం ప్రధాన లక్ష్యం.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించటం, నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగించనున్నారు. పాల్వంచ మండల వ్యాప్తంగా శుక్రవారం మొదటిరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిదేవిపల్లిలోని ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అనంతరం సర్పంచ్ భూక్యా మంజుల, కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మలు మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం. ప్రేమ్‌కుమార్, కళాశాల వైస్. ప్రిన్సిపాల్ జే. మాధవి, అధ్యాపకులు డి. రమేష్, కొండలరావు, వేముల కామేశ్వరరావు, విజయప్రసాద్, పొట్లపువ్వు శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, శ్రీదేవి, సౌమ్య, కరీమా, పవన్, ధర్మారావు, ఈ.శ్రీను, భాను ప్రవీన్, వకుల, రమేష్, హారిక, తేజస్విని, కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిధి ఉల్వనూర్, మందెరికలపాడు, మల్లారం, బంజెర, పాండురంగాపురం, లక్ష్మిదేవిపల్లి (ఎస్), రంగాపురం తదితర గ్రామ పంచాయితీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మొదటి రోజు పంచాయితీ కార్యాలయం, ఆవరణ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యాలయంలో గల పెండింగ్ ఫైళ్ళను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వాసం రుద్ర, కొర్స విజయ, మొక్కటి ధనలక్ష్మి, అజ్మీరా రుక్మా, భూక్యా లక్ష్మి, ఉప సర్పంచ్‌లు కందుకూరి శ్రీను, గజ్జి వీరన్న, మార్గం అంకయ్య, వార్డు సభ్యులు పంచాయితీ కార్యదర్శులు బి. నరేష్, మోషేస్‌కుమార్, నరేష్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మందెరికలపాడులో సర్పంచ్, కార్యదర్శి, సిబ్బందితో కలిసి వీధుల్లో తిరుగుతూ సమస్యలను, 740 మీటర్ల సిసి రహదారిని గుర్తించారు. అనంతరం సర్పంచ్ బానోత్ లక్ష్మి ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రాన్ని ఇచ్చారు.

జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాపక్షం/నేలకొండపల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు ను శుక్రవారం ఖమ్మం ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ జాకీరుల్లా ప్రారంభించారు. తొలుత సదస్సుకు సంబంధించిన సావనీర్ ను విడుదల చేశారు. భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్, ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు లో మొదటి రోజు వివిధ అంశాల పై అవగాహాన కల్పించారు. తెలంగాణ లో ఉన్న దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యొక్క ప్రాధాన్యత ను వివరించారు. ఇలాంటి సదస్సు వలన విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి పరిశోధనల పట్ల అవగాహాన కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ పరం జ్యోతి, ప్రొఫసర్స్ తోటకూర రమేష్, బానోత్ రెడ్డి, సూర్యానారాయణ, మోహంతీ సదస్సు కన్వీనర్ డాక్టర్ నర్సింగ్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, వెంకటేశ్వర రెడ్డి ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మాయ అలెక్స్ మృతి పట్ల సంతాపం

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదురు బజార్లో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఐటిఐ ఇన్స్ట్రక్టర్ మాజీ సీనియర్ జర్నలిస్టు మాయ శ్రీనివాస్ చిన్న కుమారుడు మాయ అలెక్స్ (25) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పుల్లారెడ్డి, మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సమావేశం

ప్రజాపక్షం/మణుగూరు: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే అంశంపై 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పై సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎంపీడీవో పి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పంచాయతీలో పరిపాలన రికార్డుల నిర్వహణ, తాగునీరు, మురికి కాలువలు, పారిశుద్ధ్య సమస్యలు తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమం మార్చి 6 నుంచి 12 వరకు నిర్వహిస్తారు. మొదటి దశలో పది రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొదటిరోజు మొక్కలు నాటారు. పారిశుద్ధ్య పరిసర ప్రాంతాలని పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తో పాటు వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక సమావేశం

ప్రజాపక్షం/ అశ్వాపురం: గొందిగూడెం గ్రామ పంచాయితీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎంపీడీవో ముత్యాల రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేయనున్న 99 రోజుల ప్రత్యేక ప్రగతి ప్రణాళికలో చేపట్టాల్సిన పనులపై సంబంధిత శాఖ అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సమావేశానికి హాజరై ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి మధుసూదన్‌రావు, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

కాలవలో రాళ్లు.. ప్రజల అవస్థలు..!

పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మున్సిపాలిటీ భగత్ సింగ్ నగర్ లో సైడ్ కాలవలో రాళ్లు అడ్డంగా ఉండడంతో మురుగునీరుపోక చుట్టుపక్కల ప్రజలు దోమలు, మురుగు వాసనతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులకు పన్నుల మీద ఉన్న దృష్టి ప్రజల పనుల మీద లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన ఎస్‌బిఐటి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వికసిత్ భారత్ యంగ్ పార్లమెంట్ 2026 జిల్లా స్థాయి పోటీలలో ఎస్‌బిఐటి కళాశాలకు చెందిన పి. హనుమయ్య ద్వితీయ స్థానం సాధించి సత్తా సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం తెలిపారు. ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీలలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, చట్టాలపై పట్టు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని విజేతలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. తమ కళాశాల విద్యార్థి హనుమయ్య బీహార్‌లోని బుద్ధగయలో నిర్వహించే యంగ్ ఎక్సైంజ్ ప్రోగ్రాంకు ప్రతినిధిగా ఎంపికైనట్లు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో డిగ్రీ, పిజి విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు యు. జయశ్రీ ఇంక్యుబేషన్ ఐడియాలలో ద్వితీయ స్థానం, ఎండి జునైద్ సిద్దిఖి ఉపన్యాసంలో ద్వితయ స్థానం, ఎస్‌కె షఫియా వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్

మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సమాజంపై బాధ్యతను గుర్తు చేసేలా ఇలాంటి సామాజిక ఆలోచనాత్మక పోటీలలో తమ విద్యార్థులు పాల్గొనేలా తోడ్పాటునందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెల్ బాధ్యులు డా॥ మురళీమోహన్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్ర మున్సిపాలిటీగా ఏదులాపురం

-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభోత్సవంలో చైర్ పర్సన్ పోకబత్తిని అనిత

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : పరిశుభ్ర మున్సిపాలిటీగా ఏదులాపురాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం 3వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పాలక వర్గంతో కలిసి ఘనంగా ప్రారంభించారు. తొలుత కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ...మంత్రి పొంగులేటి

శ్రీనివాస్‌రెడ్డి చొరవతో నిధులు తీసుకువచ్చి, మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పేర్కొన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాల్సిందిగా కోరారు. ప్రజలు ఏవైన ఇబ్బందులు ఉంటే నేరుగా తన కార్యాలయానికి వచ్చి తెలియజేయాలన్నారు. అనంతరం కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి చీపురు పట్టి రహదారిని శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మున్వర్‌అలీ, ఆర్‌ఐ శ్రీధర్‌రెడ్డి, మేనేజర్ మణి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిస్ట్ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాపక్షం/సత్తుపల్లి: స్థానిక మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మిస్టు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో 12వ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ (రక్తదాన శిబిరం) ను శుక్రవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న వివిధ విభాగాలకు చెందిన 51 మంది విద్యార్థిని, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. చలసాని హరి కృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఇతర వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. అదే విధంగా రక్తదానం చేసిన వారిలో శరీర అంతర కణజాల వ్యవస్థ శుభ్రపడి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. అందువలన తమ కళాశాలలో ప్రతి సంవత్సరం మిస్టు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో రక్త

దాన శిబిరం ను నిర్వహించి ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం తో పాటు సమాజానికి ఉపయోగకరమైన పని చేయడంలో తమ కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల యాజమాన్యం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంను సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రణయ్ కుమార్,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. రామకృష్ణారెడ్డి ల యొక్క ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్వి.ఆర్. దీక్షితులు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎర్ర రాజేశ్వర్, వైస్ ప్రిన్సిపల్ డా.జి. ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐ క్యు ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ రామచంద్ర రావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ కె. రామకృష్ణారెడ్డి, అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమ దాడులను ఖండించండి

ప్రజాపక్షం/సత్తుపల్లి: ఇరాన్‌పై అమెరికా ఇశ్రాయేలు దాడులను ఖండించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని సిపిఎం కార్యాలయం నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు సిపిఎం నాయకులు. సిపిఎం సత్తుపల్లి పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో వివిధ దేశాలపై దాడులు కొనసాగించడం తప్పుడు చర్యని, ఇజ్రాయిల్ దేశం ఇప్పటికే పాలస్తీనా పై దాడి చేసి వేలాది మందిని హతమార్చిందని, ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఆయిల్ ఆధిపత్యం కోసం ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేస్తుందని నెపం మోపి ఇరాన్ పై దాడి చేసి అధ్యక్షుడిని, ఉన్నత అధికారులను వందలాదిమంది ప్రజలను అంతం చేయటం, స్కూల్ పై దాడి చేసి విద్యార్థులను హత్య చేయటం దుర్మార్గపు చర్య అని, వెంటనే యుద్ధ దాడులు ఆపాలని శాంతి చర్చలు కొన

సాగించాలని యుద్ధాన్ని నివారించాలని కోరారు. ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కోలి కపోగు సర్వేశ్వరరావు, రావుల రాజబాబు, బాల బుచ్చయ్య, బండి వేలాద్రి, మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, బండి రఘుపతి రెడ్డి, మల్లికార్జున్, వెంకటేశ్వర్ రావు, గుదే రాము, జిలాని వెంకటేశ్వరావు, నబి, రాంబాబు, రత్నకుమారి, పుష్పవల్లి, బసవమ్మ, బెజవాడ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

తల్లాడలో ప్రజాపాలన

ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మండల అధికారులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. మండల ప్రజాపరిషత్ అధికారి శ్రీధర్ రాజు పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌లు, కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు

ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్‌లో ఈ వారోత్సవాలను సర్పంచ్ గోడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ సుదా హనుమంతరావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త వెంకటగిరిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం కొత్త వెంకటగిరి గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 99రోజుల ప్రత్యేక ప్రజాపాలన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య ప్రణాళిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య లోపాన్ని మురికి నీటిపారుదల సౌలభ్యానికి కావాల్సిన తగిన చర్యలు తీసుకోవటం జరిగింది. అనంతరం గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై రాబోవు రోజుల్లో సమస్యల పరిష్కారానికి కావాల్సిన ప్రణాళికపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమస్యలపై సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావుకు విన్నవించారు. గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలి

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో టీచర్స్ కాలనీ ప్రాంతంలో అభివృద్ధి పనుల్లో భాగంగా జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి శ్యామ్‌బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ రోడ్లు నాణ్యతతో ఉండాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతలు ఎక్కడ రాజీ పడవద్దని సంబంధిత కాంట్రాక్టర్లను అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజల సౌకర్యం మనకు ముఖ్యమంని కాపా చంద్రకళ తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ, వుండ్రు శ్యామ్‌బాబు, వేముల రత్నాకర్, పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతిపై రైతులకు అవగాహన

ప్రజాపక్షం/వైరా: వైరా మండలం కొండకొడిమ రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన సంస్థ ఆత్మ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల మీద అవగాహన కార్యక్రమం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మల పల్లి కరుణశ్రీ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు వినియోగించాలని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా వరిలో రైతులు తూర్పు, పడమర దిక్కున ప్రతి రెండు మీటర్లకు కాలిబాటలు తీసి వరి నాటు వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. దీనివలన గాలి, వెలుతురు బాగా వచ్చేలా అదేవిధంగా ఎరువులు చల్లడం చాలా తేలిక గాని చూపించడం జరిగింది. వెదజల్లడం అత్యంత వ్యవసాయ నూతన పద్ధతిగా వివరించడం జరిగింది. అదేవిధంగా నానో యూరియా వాడకం ఇతర డ్రోన్ డ్రోన్ స్ప్రే చేయడం ఇటువంటి ఆధునిక వ్యవసాయ విధానం రైతులు అలవరచుకోవాలని ఈ కార్యక్రమంలో రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్, విస్తరణ అధికారి పరిటాల వెంకయ్య, మేడా రాజేష్, గ్రామ సర్పంచ్, రైతులు అశోక్ తదితర రైతులు పాల్గొన్నారు.

చిన్నారికి ఆశీర్వాదం

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో తేజావత్ నాగేశ్వర రావు, బాలమ్మ మనువరాలు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆ వార్డు కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి, శ్యామ్‌బాబు దంపతులు చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వమానవాళి మనుగడకు పాటుపడాలి

- ఎంఎల్ఏ కూనంనేని

ప్రజాపక్షం/పాల్వంచ : అల్లా బోధనలతో సర్వమానవాళి పురోగతికి పాటుపడాలని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ఒడ్డుగూడెంలోని ఉమర్ ఫారూక్ మసీద్‌లో శుక్రవారం నిర్వహించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని మతాలు ఒక్కటే అని, దారులు వైరేనా గమ్యం ఒక్కటే అని స్పష్టం చేశారు. ఏ మత బోధైన ఒకరిపట్ల ఒకరు సోదర ప్రేమను కలిగి ఉండాలని చెబుతోందని, కానీ కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మతాలు, కులాల మధ్య చిచ్చులుపెట్టి వివాదాలకు ఆధ్యాం పోస్తున్నారని,దానితో సమాజంలో చీలికలు వస్తాయని అన్నారు. మతాల మధ్య గొడవలుసృష్టించేందుకు రెచ్చగొట్టే ప్రసంగాలలకు లోను కాకుండా శాంతియుత మార్గంలో సహనంతో ఓర్పుతో ఉండాలని పిలుపునిచ్చారు. మతం ఒక విశ్వాసం అని, అది సమాజ వికాసానికి తోడ్పాటు అందించాలన్నారు. బైబిల్, రామాయణ, మహాభారతం, కురాన్‌లు మానవాళి మనుగడకు తోడ్పాటు అందించాయన్నారు. ముస్లిం సమాజం అల్లా బోధనలు అనుసరించి నడుచు కోవాలన్నారు. రంజాన్ పండుగ మనిషి ఆకలి బాధను తెలుసుకునేందుకు వారి ఆకలి తీర్చిందుకు తమ వంతు కృషి చేసే పవిత్రమైన పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మసీద్‌కు కావాల్సిన మౌళిక వసతులైన విద్యుత్ సౌకర్యం, షాపింగ్ కాప్లింక్స్ నిర్మాణానికి కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా నాయకులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, కార్పొరేటర్ వీశంశెట్టి విశ్వేశ్వరరావు, శనగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, ఇట్టి వెంకట్రావు, ప్రసాద్, షేక్ ఖాసీం, అమీరుద్దీన్, మహ్మద్ యాఖూబ్, మంజూర్, మహ్మద్ యూసుఫ్, ఖాజా పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడాలి

-మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నరసయ్య

ప్రజాపక్షం/కారేపల్లి: దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ పేదల జీవితం కష్టాల్లోకి నెట్టబడుతోందని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నరసయ్య అన్నారు. కారేపల్లి మండలం గ్రామంలోని అమరుడు లక్ష్మీ నరసు నగర్‌లో శుక్రవారం జరిగిన అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ తొలి మహాసభలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో అనేక చట్టాలను మార్చి ప్రజలపై భారాలు మోపుతున్నారని, రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేరలేదని, నల్లధనం తీసుకొన్ని ప్రతి కుటుంబానికి రూ 15లక్షలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మహాసభలో ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా కూరాకుల నరసయ్య, ఉపాధ్యక్షుడిగా చల్ల రాజు, ప్రధాన కార్యదర్శి కేలోతు పాపారావు, సహాయ కార్యదర్శిగా కోడెం సీతారాములు, కోశాధికారిగా ఎస్‌కె హుస్సేన్ బి తదితరులను ఎన్నుకున్నారు. ఉపాధి హామీ పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజుకు రూ 600వేతనం ఇవ్వాలని సభ తీర్మానించింది. కార్యక్రమంలో పలు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి

-ప్రగతి ప్రణాళిక సన్నాక సమావేశంలో ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ తహసిల్దార్ లూథర్ విల్సన్

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా చూస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ సభలలో వివరిస్తూ గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో చేపట్టవలసిన పనులను గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన సన్నాక సమావేశం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 40 గ్రామ పంచాయతీల సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ మాట్లాడుతూ మార్చి 6 నుండి 12వ తేదీ వరకు గ్రామాలలో సమస్యలను గుర్తించాలని ముఖ్యంగా తాగునీరు పారిశుద్ధం వైద్యం విద్య వ్యవసాయం నర్సరీలలో మొక్కల పెంపకం చెరువుల సమస్యలు విద్యుత్ లైన్లు వీధి దీపాలు ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం భూ సమస్యలు రైతుల సమస్యలు గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మౌలిక వసతుల కల్పనకు పనులు గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలను 99 రోజులలో ఐదు దశలలో నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని 10 థీమ్ లతో కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామసభలు ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తారని ముఖ్యంగా ఈ 99 రోజుల్లో పనులను గుర్తించి పనులను పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లూథర్ విల్సన్, డాక్టర్ బోడ వసుంధర, డాక్టర్ అవినాష్ ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, పిఆర్ ఏఈఈ ప్రఫుల్ల కుమార్, మిషన్ భగీరథ ఏఈఈ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ లు కర్నాటి రాజేంద్రప్రసాద్ వనవాసం నరేందర్ రెడ్డి గుమ్మడి దేవ భిక్షం గండు చంద్రయ్య, బానోత్ సిమ్లా, ధరావత్ వెంకన్న, మోర అనిల్ రెడ్డి, గూడూరు ఉపేందర్, బానోత్ ఆర్మీ రవి, కామల్ల సువార్త, చిర్రా నర్సమ్మ, అజ్మీర నీలిమ, మందుల అరుణ, సంఘ బత్తుల స్వాతి రెడ్డి, కొవ్వూరి పద్మ, నల్లమల్ల కీర్తి, జడల సుస్మిత, గుగులోత్ కమల, బోడ మంజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కట్ల సంతోష్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమం మొత్తం 99 రోజులు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు సభ్యులు ధీరావత్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పాల్గొని ఆ వార్డు నందు ఉన్న చెత్తను మొత్తం చీపురు కట్టలతో ఊడ్చి వాటిని ఎత్తి ట్రాక్టర్ ద్వారా డంపింగ్‌యార్డ్‌కు తరలించడం వైరా మున్సిపాలిటీలను ప్రజలు ఈ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐదు దశల్లో 10 వారాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆరోగ్యం, సంక్షేమం, పిల్లల భద్రత, వైద్యం, డ్రగ్స్ అడ్డుకట్ట, రైతు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమాలపై కార్యక్రమాలు చేపట్టి ఆయా శాఖల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పథకాలను అట్టడుగు స్థాయి వరకు అందేటట్లు చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు కాంగ్రేస్ పార్టీ నాయకులు మాచర్ల నరేష్, బోడా రాందాస్, తిరుపతిరావు పాల్గొన్నారు.

అరసం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/ ఖమ్మం : అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అరసం బాధ్యులు కోంపల్లి రామయ్య తెలిపారు. ఈనెల ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి అరసంతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. అరసం బాధ్యులు పల్లెరు వీరస్వామి, కెవిఎల్, నిధి, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ లతో పాటు వివిధ సాహిత్య వేదికల బాధ్యులు సాధనాల వెంకట స్వామి నాయుడు, ముప్వా శ్రీనివాసరావు, రాంబ్రహ్మం, లెనిన్ శ్రీనివాస్, సృజన్ కుమార్, రౌతు రవి, సిపిఐ బాధ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, శింగు నర్సింహారావు తదితరులు హాజరుకానున్నట్లు రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా మహిళా రచయితలకు సన్మానం చేయడంతో పాటు కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

సిపిఎం పట్టణ కన్వీనర్‌గా సుంకర సుధాకర్

ప్రజాపక్షం/వైరా: సిపిఎం వైరా పట్టణ కమిటీ కన్వీనర్‌గా సుంకర సుధాకర్‌ను పార్టీ పట్టణ కమిటీ నియమించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. వైరా బోడేపూడి భవన్‌లో మచ్చా మణి అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చింతనిప్పు చలపతిరావు స్థానంలో జిల్లా కమిటీ సభ్యుడు అయిన సుంకర సుధాకర్‌ను వైరా పట్టణ కమిటీ కన్వీనర్‌గా కొనసాగతారని సమావేశం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చీపురు చేత పట్టి..ఆఫీసు శుభ్రపరిచి...

ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్

ప్రజాపక్షం/వైరా: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తొలిరోజు వైరాలో తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ సురేష్ బాబు, కార్యాలయం సిబ్బంది జిపివోలు అందరూ శుభ్రత కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్‌బాబు చీపిరి కట్ట చేతబట్టి కార్యాలయాన్ని ఊడ్చారు. అదేవిధంగా తోటి ఉద్యోగులు కూడా కార్యాలయం మొత్తం శుభ్రపరించి నీటుగా తయారు చేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ 99 రోజులపాటు జరిగే ఈ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కార్యాలయాల పరిశుభ్రత ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించడం, పెండింగ్ ఫైల్స్ పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ 99 రోజులు జరిగే ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తహశీల్దార్ కోరారు.

పరిశుభ్రతే ప్రధానం

ప్రజాపక్షం/ కొత్తగూడెం : ప్రజాపాలనలో కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం 56వ డివిజన్ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలకు నిర్వహించారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న కాల్వలను కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది శుభ్రపరుస్తున్నారు. అదే విధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా శాంతిప్రియ మాట్లాడుతూ పరిశుభ్రతే ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను శుభ్రం చేయించడం ద్వారా దోమల బెడద తప్పుతుందని చెప్పారు. డివిజన్ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు అనునిత్యం నిర్వహిస్తూ మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఇందుకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. డివిజన్‌లో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించాలని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సంధ్య, జవాన్ నవీన్, 56వ డివిజన్ కార్యదర్శి గడ్డం సతీష్ బాబు, రమాదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులతో తియ్యాలి

ప్రజాపక్షం/ కొత్తగూడెం : వికే మైన్‌లో బొగ్గు ఉత్పత్తి, ఇతర పనులు సింగరేణి కార్మికులతోనే చేయించాలని, సత్తుపల్లి డిప్యుటేషన్ కార్మికులను వికే మైన్‌లో నియమించాలని కొత్తగూడెం సింగరేణి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లిఖార్జున రావు, కేంద్రకార్యదర్శి వంగా వెంకట్ అన్నారు. ఈ మేరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం (ఏఐటియూసి) ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజుకు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వికే కోల్ మైన్‌లో బొగ్గు వెలికితీత సింగరేణి కార్మికులతోనే చేయించాలని అన్నారు. సరైన సిబ్బంది, పనుతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గౌతం ఖని ఓపెన్ కాస్ట్ మూతబడిన తర్వాత సత్తుపల్లితో పాటు పలు ఏరియాలకు కార్మికులను డిప్యుటేషన్‌పై పంపించారని, అలాంటి వారిని తిరిగి వికే మైన్‌లోకి తీసుకోవాలన్నారు. వికే కోల్‌మైన్ ప్రైవేటీ కరణ చేస్తే ఇక్కడ కార్మికుల సంఖ్య తగ్గిపోతుందని, ప్రజలతోపాటు వ్యాపార వర్గాలు కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా మనుగడ కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రయోజాలకు పెద్దపీట వేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, వికే మైన్ పిట్ కార్యదర్శి ఎంఆర్‌కే ప్రసాద్, స్టోర్ పిట్ కార్యదర్శి కమల్, వర్క్‌షాపు పిట్ కార్యదర్శి మధుకృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి, బండారి మల్లయ్య, రమణ, నరేష్, సాయిపవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

81 సర్వే నెంబర్ భూమి ఎంతో చెప్పాలి

-గుట్టను పరిశీలించిన సిపిఐ నాయకులు
-82, 83 సర్వే నెంబర్ల భూమి ఏమైంది
-డంపింగ్‌యార్డ్‌తో విద్యార్థులకు ఇబ్బంది
-వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని కొణిజర్ల మండలం దిద్దుపూడి రెవిన్యూలో 81 సర్వే నెంబర్ ప్రభుత్వ గుట్టను శుక్రవారం సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్ర బాబు, వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు దిద్దుపూడి సిపిఐ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గుట్ట చుట్టుప్రక్కల ప్రాంతాలను వారు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్ర బాబు మాట్లాడుతూ దిద్దుపూడి రెవిన్యూలో 82,83 సర్వే నెంబర్ భూములు పేద ప్రజలకు చెందాయి, ఆ భూములకు సంబంధించి కోర్టులో కేసు ఉందని వారు తెలిపారు. 81 సర్వే నెంబర్‌లో ఎంత భూమి ఉంది అనేది అధికారులు స్పష్టత చేయకుండా రెండు ఎకరాలు ఎలా కేటాయించారని ఆయన అన్నారు. 82,83 సర్వే నెంబర్‌లలో ఉన్న భూమి ఎవరి ఆధ్వర్యంలో ఉంది అనేది కూడా అధికారులు నిగ్గుతేల్చాలని అన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్న అధికారులు ఎందుకు మౌనం వీడటం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారులు కేటాయించిన డంపింగ్‌యార్డ్ స్థలంకు కూత వేటు దూరంలోనే న్యూలిటిల్ ఫ్లవర్ విద్యాలయం గత కొన్ని సంవత్సరాల నుంచి కొనసాగుతుందని, వందలాది మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుంటున్నారని, ఇక్కడ డంపింగ్ ఏర్పాటు చేస్తే వచ్చే వ్యర్థాలకు విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అధికారులు దీనిపై ఒకసారి పునరాలోచించాలని వారు అన్నారు. ప్రభుత్వ గుట్టను ఆక్రమణ నుంచి పూర్తిస్థాయిలో రక్షించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని, 82,83 సర్వే నెంబర్‌లు భూమి ఎక్కడుంది ఏమైందనేది కూడా అధికారులు బహిర్గతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొండా రామకృష్ణ, అమర్లపూడి కాంతమ్మ, అమర్లపూడి కుమారి, అమర్లపూడి వెంకటమ్మ, రాణి, అమర్లపూడి లాజరు, అమర్లపూడి వెంకటమ్మ, రాణి, అమర్లపూడి లాజరు, అమర్లపూడి రూబేను, అమర్లపూడి తేజ, అమర్లపూడి అనిల్, అమర్లపూడి ఆనందరావు, అమర్లపూడి మనోజ్, అమర్లపూడి రాజేష్, గుజ్జర్లపూడి ఏసోబు, గుజ్జర్లపూడి బాలశివుడు తదితరులు పాల్గొన్నారు.

తొలి ప్రభుత్వ కార్యక్రమానికి కౌన్సిలర్లందరికీ అందని పిలుపు

- అధికారులు తీరు సరికాదు :
32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి
- మరోమారు ఇలా జరగదంటూ కమిషనర్ మున్వర్‌ఆలీ వివరణ

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీ తొలి ప్రభుత్వ కార్యక్రమం వివాదానికి దారితీసింది. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రతిపక్ష కౌన్సిలర్లకు ఆహ్వానం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజల ఓటు ద్వారా ఎన్నిన తమను అధికార యంత్రాంగం పక్కన పెట్టడం ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధమని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి జరిగే కార్యక్రమాల్లో ప్రజల సమస్యలను నేరుగా ప్రతిబింబించే కౌన్సిర్ల పాత్ర ఎంతో కీలకం అని గుర్తు చేస్తున్నారు. అలాంటి వారికి సమాచారం ఇవ్వకపోవడంపై ఉద్దేశం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది కేవలం నిర్లక్ష్యమా? లేక కావాలనే అవమానించాలనే ధోరణా? అనే అనుమానులు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా 32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ...తనకు ఎటువంటి సమాచారం లేకపోవడంతో కార్యక్రమానికి హాజరుకాలేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కమిషనర్ మున్వర్‌ఆలీని ప్రజాపక్షం వివరణ కోరగా...కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు చైర్ పర్సన్ తెలుపుకుంటానని చెప్పారు. సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ కౌన్సిలర్లకు మా కార్యాలయ సిబ్బంది సమాచారం ఇస్తామన్నారు. మరో మారు ఇటువంటి పొరపాటు జరగకుండా మున్సిపాలిటీ నుంచి అధికారికంగా ఆహ్వానం ఇస్తామన్నారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

- కలెక్టర్ అంకిత్

ప్రజాపక్షం/ కొత్తగూడెం : జిలాల్లో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయన టెలీకాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంకిత్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవలు విస్తరణ, మాదక ద్రవ్యాల వినియోగ నివారణపై అవగాహన కార్యక్రమాలు, రోడ్డు భద్రతా చర్యలను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా కోతులు,వీధి కుక్కలసమస్యలను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి 24 గం.కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్యం, విద్యార్థులకు అందించే భోజన వసతులపై అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులకు యూరియా ఎరువులు సమర్థ వినియోగంపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు నివారించడం, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీరుణాలు అందించడం కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యచరణను విజయంవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు.

ధ్యానంతో నైతిక విలువలు పెంపొందుతాయి..

ప్రజాపక్షం/ బోనకల్ : మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పల్లె ప్రపంచ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి సత్సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కాటేపల్లి అశ్విని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి సత్సంగాలు ఎంతోఉపయోగకరమని అన్నారు. సత్సంగం ద్వారా గ్రామస్తుల్లో సద్భావనలు పెరిగి గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ సత్సంగం అనేది కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, సమాజంలో నైతిక విలువలు పెంపొందించడానికి ఇది మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని కాపాడటం, ప్రజల్లో సేవాభావం పెంపొందించటం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో రాబోయే తరాల్లో మంచి విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పిడిమిడ్ ఆధ్యాత్మిక సంస్థ బాధ్యులు కట్టమూరి పూర్ణ చందర్‌రావు విద్యార్థులు, గ్రామస్తులకు ధాన్యం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండేటి అప్పారావు, ఆలయ చైర్మన్ బొగ్గారపు రామచంద్రయ్య, మలినాథ మహానాగ శివాలయం చైర్మన్ తాళ్లూరి రామారావు, పల్లె ప్రపంచం నేత్రనిధి బాధ్యులు చలుమల అజయ్‌కుమార్, పూజారి వజ్రాల రాధాకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని 43వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పాత జెఆర్ ప్రసాద్ ఆసుపత్రి ఎదురుగా సిసి డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ నీరజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.15 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిజి క్లెమెంట్, నాయకులు సతీష్‌రెడ్డి, ఎఈ శ్యామ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పలు డివిజన్లలో చేపట్టిన కార్యక్రమాల్లో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. పారిశుధ్య పనులతో పాటు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

నేడు విశ్రాంత మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఆర్‌పిఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ పిల్లలమర్రి కొండలరావు లు తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పిఆర్‌పిఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిఆర్‌టియు జిల్లా భవనంలో శనివారం ఉదయం 10 గంటలకు ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ సిఈవో వెంకట నాగ పద్మజ లు హాజరవుతారన్నారు. విశ్రాంత మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి పథకం క్రింద లబ్దిదారులకు మంజూరైన చెక్కులను సర్పంచ్ గాజుల కృష్ణారావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి అనురాధ, సొసైటీ మాజీ ఛైర్మన్ తాతా రఘురాం, నాయకులు వెంకటనర్సయ్య, రెంట్యాల ప్రసాద్, తూరి గంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాపక్షం/ బోనకల్ : అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చిన్నబీరవల్లి సర్పంచ్ కాటేపల్లి అశ్విని అన్నారు. శుక్రవారం గ్రామంలో రెండు అంగన్వాడీ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్ల కార్యకలాపాలను పరిశీలించి పిల్లల హాజరుశాతాన్ని తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషకాహారంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు వంటి పోషకాహార పదార్థాలు సమయానికి సక్రమంగా అందించాలని, అంగన్వాడీ సెంటర్‌కు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాచూడాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, ఎన్‌జీవో క్లస్టర్ నర్సమ్మ, 3వ వార్డు సభ్యులు పేరబత్తిని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేషన్ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాపక్షం/ కొత్తగూడెం : ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కార్పోరేషన్ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 16 వార్డుల్లో మునిగడప పద్మ, 17వ వార్డుల్లో కంచర్ల హిమశ్రీ, 56వ డివిజన్‌లో గడ్డం శాంతిప్రియతో పాటు 60 డివిజన్లవ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్వలు తీయించడం, చెత్తాచెదారం తొలగించడం, పిచ్చి మొక్కలను తీసేయడం వంటి పలు పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించారు. దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రజలు కూడా స్వీయ పారిశుధ్య చర్యలను పాటించి సహకరించాలని కోరారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహింపామని వైద్యులు, నర్సులు, అంగన్ వాడీ టీచర్లు, స్వయం సహాయసంఘాలతో సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.